అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో
ఘనంగా స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ -2026

పాల్వంచ,సెప్టెంబర్,17 (వాయిస్ టుడే): సాంకేతిక విద్యారంగంలో వస్తున్న అనేక తాజా మార్పులకు అనుగుణంగా విద్యార్థులను సంసిద్ధులు చేసి, నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునే విధంగా, విద్యార్థులకు ప్రయోగాత్మకంగా తర్ఫీదు ఇచ్చే లక్ష్యంతో భద్రాద్రి జిల్లా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ ఏక్తాన్-2026 స్ఫూర్తిదాయకంగా నిలిచింది. పాల్వంచ అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ, ఇన్నోవేటీవ్ సెల్ ఆధ్వర్యంలో గురువారం స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ - 2026 కోసం ఇంటర్నల్ హ్యాక్ థాన్ అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో ప్రారంభమైంది.

రెండు రోజుల పాటు జరగనున్న ఈ తొలి రోజు ప్రారంభం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్,ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ఉ ఇంజనీరింగ్ ప్రొఫేసర్ డాక్టర్. జగన్ మోహన్ రాజు హాజరై హ్యాక్ థాన్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఎర్త్ యూనివర్సిటీ సీ. యస్. సీ. విభాగం హెడ్,ప్రొఫేసర్ డాక్టర్. కిషోర్ కుమార్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి సారధ్యం వహించిన కళాశాల చైర్మన్ టి. భరత్ కృష్ణ మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాక్ థాన్ - 2026 ను జాతీయ స్థాయి పోటీలలో పాల్గనడానికి విద్యార్థులను సిద్ధం చేసే లక్ష్యంతో ఈ ఇంటర్నల్ హ్యాక్ థాన్‌ను నిర్వహిస్తున్నామని,విద్యార్థుల్లో సరికొత్త ఆలోచనలను, సృజనాత్మకతను, సమాజంలో సానుకూల ప్రభావం చూపించే పరిష్కార మార్గాలను చూపగలిగేలా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, డాక్టర్.టి. అవని,డైరెక్టర్ యన్. వి. సుబ్బారావు,ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రవి, వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకన్న,కో ఆర్డినేటర్ డాక్టర్ డి. ప్రణీత్,వివిధ డిపార్ట్మెంట్స్ విగాధిపతులు,సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యూపీఐ చార్జీలను వెంటనే రద్దు చేయాలి: పి డి ఎస్ యు

విద్యార్థులు, సామాన్య ప్రజలపై అదనపు భారాన్ని మోపొద్దు

సింగారి వెంకటేష్ పి డి ఎస్ యు నిర్మల్ జిల్లా అధ్యక్షులు డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి(వాయిస్ టుడే)సెప్టెంబర్ 17: నిర్మల్ జిల్లా కేంద్రంలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ ప్రకటన చేయడం జరిగింది ఈ సందర్భంగా దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో యూపీఐ లావాదేవీలపై ఎలాంటి చార్జీలు విధించినా అది విద్యార్థులు, చిరు వ్యాపారులు, కార్మికులు, సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారంగా మారుతుంది. యూపీఐ చెల్లింపులు ప్రజల నిత్యజీవితంలో భాగంగా మారినందున, వాటిపై అదనపు చార్జీలు విధించే విధానాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తోంది. ప్రజలకు సౌకర్యవంతమైన, అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపు వ్యవస్థను కొనసాగించాలి.యూపీఐ సేవలను లాభార్జనకు కాకుండా ప్రజా ప్రయోజనానికి ఉపయోగించాలి. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు డిమాండ్ చేస్తుంది లేనియెడల దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించండి.

మా డిమాండ్లు:.

యూపీఐ లావాదేవీలపై చార్జీలను పూర్తిగా రద్దు చేయాలి.
విద్యార్థులు, సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపకూడదు.
డిజిటల్ చెల్లింపులను ప్రజలకు ఉచితంగా, సులభంగా అందుబాటులో ఉంచాలి.
యూపీఐ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి.
యూపీఐ చార్జీలు రద్దు చేయాలి

విద్యార్థులు– ప్రజలపై అధిక భారాన్ని తగ్గించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి.రాజ్,కార్తీక్ జిల్లా నాయకులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 17: తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఐక్యత, సామరస్యం, సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో సాగిన ఉద్యమాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం.. నా ఊపిరి
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
చిరుమర్రి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడి నివాసంలో ఆత్మీయ కలయిక

ముదిగొండ మండలం సెప్టెంబర్ 17 వాయిస్ టుడే : కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సేవలందిస్తున్న కార్యకర్తలే తన బలమని, వారే తన ఊపిరి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. చిరుమర్రి గ్రామంలో గురువారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా ఆయన తన చిన్న కుమారుడితో కలిసి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పరసాగాని సైదులు గౌడ్ నివాసానికి వెళ్లారు. సైదులు గౌడ్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. తమ నివాసానికి స్వయంగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రికి సైదులు గౌడ్ కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శివ మిత్ర గణేష్ మండలి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 17: నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో శివమిత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శివమిత్ర గణేష్ మండలి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్పీ రాజు, రాఘవేంద్ర చారి, నాయకులు సిరికొండ శ్రీనివాస్, లక్కాకుల వంశీ పాల్గొన్నారు.

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 76వ జన్మదినం సందర్భంగా హరిత సందేశం

దేగాం దత్తాత్రేయ మందిరంలోమొక్కలు నాటిన ప్రజా ట్రస్ట్ చైర్మన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 17: భైంసా మండలం దేగాం గ్రామంలో కొలువుదీరిన దత్తాత్రేయ ఆలయంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటిల్ పూజా కార్యక్రమం హారతి నిర్వహించి,అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటి, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలొ భాగంగా ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటిల్ మాట్లాడుతూ మోదీ గారి జన్మదినం సందర్భంగా ఈ రోజు సాయంత్రం 6:30 గంటల నుంచి 7:00 గంటల వరకు ప్రతి ఇంటి గడప ముందు ఒక దీపాన్ని వెలిగించి, ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ కి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, భగవంతుని కృప ఎల్లప్పుడూ ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముధోల్, సుభాష్ జాదవ్ డిగ్రీ కాలేజ్ డెవలప్‌మెంట్ మెంబర్ మనోజ్ పాపిన్వార్ మాజీ ఉప సర్పంచ్ ఎల్లప్ప ,ముత్యం రెడ్డిగారు ,కిష్టయ్య ముదిరాజ్ ,నరేష్ వార్డ్ మెంబర్ ఆమెడా లింగన్న దేగాం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అర్చకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా డీపీఓలో జాతీయ పతాకావిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)సెప్టెంబర్ 17: ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయం (డి పి ఓ)లో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఎస్పీకి నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం జిల్లా ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీస్ సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఏఓ ఎండి యూనస్ అలీ, సీఐలు కృష్ణ, సమ్మయ్య, మల్లేష్, గోవర్ధన్ రెడ్డి, ఆర్ఐ అడ్మిన్ రామ్ నిరంజన్, ఎస్ఐలు ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

విద్య వివాహాలకు దరఖాస్తుల ఆహ్వానం
ఆర్యవైశ్య విద్యా వివాహ ట్రస్ట్ అధ్యక్షుడు దేవి ప్రసాద్

పాల్వంచ, సెప్టెంబర్ 17 (వాయిస్ టుడే): విద్య, వివాహాలకు సహాయం కోరే ఆర్యవైశ్యుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్యా వివాహ సహాయ ట్రస్ట్ అధ్యక్షులు దేవి ప్రసాద్ పేర్కొన్నారు. పత్రికా ప్రకటన విడుదల చేశారు. పేద ఆర్యవైశ్యులకు సహాయం చేయడమే ట్రస్ట్ లక్ష్యమన్నారు. 2012లో ట్రస్టును స్థాపించినట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 375 మంది విద్యార్థులు, 15 మంది పేద మహిళలకు వివాహ ఖర్చుల నిమిత్తం సుమారు రూ. 20 లక్షలు వెచ్చించినట్లు వివరించారు. పాల్వంచ, కొత్తగూడెం, చంద్రుగొండ, ములకలపల్లి, దమ్మపేట, బూర్గంపాహాడ్, లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద ఆర్య వైశ్యులు సెప్టెంబర్ 27 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్ 9848183504, 9493122310, 9848071423, 9440991682 ను సంప్రదించాలని తెలిపారు.

ఘనంగా నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు

శ్రీ కాళహస్తి(వాయిస్ టుడే)సెప్టెంబర్ 17: శ్రీకాళహస్తి బిజెపి కోలా ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. సరస్వతి ఆడిటోరియంలో ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు టిడిపి నాయకులు జనసేన నాయకులు బిజెపి గ్రామీణ పార్టీ నాయకులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ. నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా పరిపాలనలో దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలపాలనే సంకల్పంతో ఆయన పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించేందుకు యువత, పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. శిబిరంలో బీజేపీ శ్రేణులతో పాటు కూటమి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల పక్షపాతిగా రేవంత్ రెడ్డి సర్కార్
నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత

నల్గొండ సెప్టెంబర్ 17(వాయిస్ టుడే ప్రతినిధి): బడుగు,బలహీన,దళిత సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశానికి ఆదర్శమని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు. గురువారం నాడు సెప్టెంబర్ 17 ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శివాజీ చౌరస్తా టీటీడీ కళ్యాణ మండపం వద్ద జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి ప్రధాని నెహ్రూ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సహాసోపేతమైన నిర్ణయాల వల్ల నిజాం సంస్థానం తెలంగాణలో విలీనం అయ్యిందని గుర్తుకు చేశారు. దేశ స్వాతంత్ర ఉద్యమం తెలంగాణ విముక్తి పోరాటంలో లేని బిజెపి నేడు విమోచన అంటూ హడావిడి చేయటం సిగ్గుచేటని బ్రిటిష్ పాలకులకు వత్తాసు పలికి దేశానికి ద్రోహం తలపెట్టిన ఆనాటి ద్రోహుల సమూహం నేటి బీజేపీ అని విమర్శించారు. యూపీఐ లాంటి సేవలపై చార్జీల వెనుక బీజేపీ కుట్ర ఉన్నదని అందుకే రాత్రికి రాత్రి యూపీఐ చార్జీలు విదించారని అలాంటి పార్టీని దేశ ప్రజలు క్షమించరని అన్నారు. నేడు తెలంగాణలో ప్రజా పాలన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పేద ,మధ్యతరగతి రైతులు విద్యార్థి, యువత, మహిళలకు లబ్ధి చేకూరుతుందని అందుకే ప్రజా పాలన పేదల పక్షపాతిగా నిలబడిందని కొనియాడారు. పేదల ఆకలి తీరడానికి సన్నబియ్యం 500 రూపాయల, సన్న వడ్ల బోనస్,ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా లాంటి పథకాలకు 1.75 లక్షల కోట్ల ఖర్చు చేసిన ఘనత రేవంత్ ప్రభుత్వానిదని అలాంటి రైతు పక్షపాతి ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరమన్నారు. రైతుల, మహిళల దీవెనతో 2029లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని రెండవసారి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, మేకల రాజేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు,చర్లపల్లి గౌతమ్,మద్దిమడుగు రామస్వామి, వంగాల వెంకట్ రెడ్డి,మిట్టపల్లి నాగరాజ్,ఎండి అజీజ్, ఎండి ఫిరోజ్,అకటి సైదులు, ఈద భాస్కర్, పరమేష్, అమన్, నాగుల్,సచిన్,వినీత్, శరత్, మంజునాథ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కూచాడి శ్రీహరిరావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)సెప్టెంబర్ 17 నిర్మల్: నిర్మల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరిరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలపై నాయకులు మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మరియు మాజీ మంత్రి అల్లుళ్ళ ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ నిర్మల్ మార్కెట్ చైర్మన్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు